# నినాదం

నిఖార్సైన జర్నలిజం

ఆదివారం 22 సెప్టెంబర్ 2024 **తెలంగాణ ప్రాంతీయం** పేజీలు : 08


## కమిషనర్ చాహత్ బాజ్ పాయ్‌ని
# కలిసిన బీసీ సంఘం నాయకులు



**కరీంనగర్, సెప్టెంబర్ 21(నినాదం న్యూస్) :** శనివారం రోజున కరీంనగర్ మున్సిపల్ కార్పోరేషన్ కమీషనర్ చాహత్ బాజ్పాయ్ ని కలిసి కరీంనగర్ కార్పొరేషన్ లో అన్ని డివిజన్లలో కుక్కల బెడద,చిన్నపిల్లలు వాహనదారులకు,పాదచారులకు ఇబ్బంది కలుగుతుందని దాని గురించి దానిపై తగిన చర్యలు తీసుకోవాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గాండ్ల రమేష్ పటేల్ కోరడం జరిగింది. కమిషనర్ తక్షణమే స్పందించి సంబంధిత వెటర్నరీ డాక్టర్ కు మున్సిపల్ సిబ్బంది కి ఆదేశాలు జారీ చేశారు.తగు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి తచెప్పారు వెంటనే స్పందించిన కమిషనర్ కు ధన్యవాదాలు తెలిసిన రమేష్ పటేల్.

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్



**అల్వాల్, సెప్టెంబర్ 21 (నినాదం న్యూస్) :** మల్కాజిగిరి సర్కిల్ ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి కాషా నగేష్ కుటుంబ సభ్యులు కూతురు జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్. ఆమెకు శాలువాతో సత్కరించి కేక్ కట్ చేయించి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిషోర్ పాల్గొన్నారు.

## కాలనీ సమస్య పరిష్కరించినందుకు
# ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు



**అల్వాల్, సెప్టెంబర్ 21 (నినాదం న్యూస్) :** అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్ మడికట్ల బస్తీ, శ్రీ దామ్ ఎన్క్లేవ్ ఎన్నో ఏళ్లుగా అపరిస్కృతంగా వర్షాకాలంలో వరద ముంపు సమస్యల పరిష్కారం కోసం ఎయిర్ ఫోర్స్ స్టేషన్ హకీంపేట్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గ్రూప్ కెప్టెన్ శ్రీ నరేంద్ర వర్మని కలిసి ఎమ్మెల్యే మర్రి రజశేఖర్ రెడ్డి. బల్దియా ఇంజనీరింగ్ విభాగం అధికారులు మరియు స్థానిక ప్రజలను పరస్పరంసమన్వయ పరుస్తూ, అవసరమైన చోట తన సలహాలు సూచనలు ఇస్తూ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తున్నారు. శనివారం ఎయిర్ ఫోర్స్ స్టేషన్ చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ తో సమావేశంలో ఎమ్మెల్యే ఎయిర్ ఫోర్స్ కాంపౌండ్ లోపల కొన్ని ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని, ఎయిర్ ఫోర్స్ లోపటి నుండి వర్షపు నీరు పైపులైన్ కాంపౌండ్ అవతలికి వదిలితే అక్కడి నుండి 1.5 మీటర్ వెడల్పు డ్రైన్ నిర్మించుకుంటే సమస్య పరిష్కారం అవుతుందని ఎయిర్ ఫోర్స్ అధికారులకు ఎమ్మెల్యే సూచించడంతో వారు కూడా సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో బల్దియా ఈ.ఈ. శ్రీకాంతి, ఎ.ఈ . రవళి నాయకులు డోలి రమేష్, శోభన్ బాబు, ప్రశాంత్ రెడ్డి, మహేష్ స్థానికులు కపిల్ రావు,సందీప్ తదితరులున్నారు.

## నూతన మార్గదర్శకాలు జారీ చేసిన మత్స్య శాఖ డైరెక్టర్



**మల్లాపూర్, సెప్టెంబర్ 21 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ఫిషర్మేన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా కొత్త మత్స్య సొసైటీల ఏర్పాటు, ఇప్పటికే కొనసాగుతున్న సొసైటీల్లో నూతన సభ్యత్వాల విషయంలో పాత విధానంలోనే ముందుకు సాగాలని నిర్ణయం చేస్తూ మెమోను సవరణ చేస్తూ ఒక్కో సభ్యునికి చెందిన కుల, నివాస, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు ఒక్కొక్కరిగా ఇకపై ఇవ్వాల్సిన అవసరం లేకుండానే సొసైటీలు, సభ్యత్వాలు చేసుకోవచ్చని కొత్త మార్గదర్శకాలు జారీ చేసిన మత్స్యశాఖ డైరెక్టర్ ప్రియాంక అల కి , మత్స్యశాఖ డైరెక్టర్ కు సూచనలు అందించి నూతన సొసైటీ సభ్యత్వాలకు అడ్డంకిగా మారిన మెమోను సవరణ చేయించి గంగపుత్రులకు న్యాయం చేసిన మత్స్యశాఖ ఛైర్మన్ మెట్టు సాయి కుమార్‌కి కృతజ్ఞతలు తెలిపారు. గంగపుత్రుల సమస్యల పట్ల సత్వరమే స్పందిస్తున్న మెట్టు సాయి కుమార్ కి గంగపుత్ర జాతి అండగా నిలవాల్సిన అవసరం ఉందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఫిషరీస్ ఫెడరేషన్ కోపరేట్ ఛైర్మన్ మెట్టు సాయి కుమార్, టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు, రాష్ట్ర మత్స్యకారుల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్టు తెలిపారు.

# పల్లె పోరుకు రంగం సిద్ధం

## తేలిన ఓటర్ల జాబితా
## ఉమ్మడి జిల్లాలో 1740 గ్రామ పంచాయతీలు



- మొదలైన ఎన్నికల సందడి
- ఈనెల 28న వార్డుల వారీగా జాబితా

**కోదాడ, సెప్టెంబర్ 21 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి కసరత్తులు ముమ్మరం చేసింది. దీంతో భాగంగా పల్లె పోరుకు రంగం సిద్ధమైంది. ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి.వీలైనంత త్వరగా స్థానిక ఎన్నికలు పూర్తి చేయాలనే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తుంది. ఒక వైపు కులగణన తరువాతే స్థానిక పోరు ఉంటుందని ప్రకటించిన ప్రభుత్వం తాజాగా స్థానిక పోరుకు సంబంధించిన ఓటర్ జాబితాను విడుదల చేసింది. ఈనెల 13 ఓటర్ ముసాయిదానువిడుదల చేశారు. 14 నుంచి 21 వరకు అభ్యంతరాలను స్వీకరిస్తారు.18న జిల్లా స్థాయిలో 19న మండల స్థాయిలో సమావేశం నిర్వహిస్తారు.ఈనెల 28న వార్డుల వారీగా ఓటర్ తుది జాబితాను ప్రకటించనున్నారు.దీంతో గ్రామాల్లో ఎన్నికల వేడి రాజుకుంది.

3లో


# ఉపాధ్యాయుల సేవలు మరువలేనివి



**వెల్గటూర్,సెప్టెంబర్21(నినాదం న్యూస్):** మండలంలోని పాశిగామ గ్రామంలో గత కొన్నేళ్లుగా విధులు నిర్వహించి,విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయుల సేవలు మరువలేనివని గ్రామస్తులు,విద్యార్థుల తల్లిదండ్రులు కొనియాడారు.పాశిగామ ప్రాథమిక పాఠశాలలో సుదీర్ఘకాలం పాటు సేవలందించి ప్రధానోపాధ్యాయురాలుగా రెండున్నరేళ్ల పాటు పనిచేసిన యాదలక్ష్మి,13 ఏళ్ల పాటు ఉపాధ్యాయురాలిగా పనిచేసిన చంద్రకళను ఘనంగా సన్మానించారు. విద్యార్థుల అభ్యున్నతి కోసం వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ఉపాధ్యాయులు తల్లిదండ్రుల సమావేశంలో విద్యార్థుల ప్రగతి, హాజరు, మౌలిక వసతుల కల్పన తదితర అంశాల గురించి చర్చించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నీలం సంపత్ కుమార్, ఉపాధ్యాయుడు చిప్ప మహేష్, సిఆర్పి వైద్య వెంకటేశ్వర్లు, ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మన్ గుండ మంజుల, ఎస్ఎంసి మాజీ ఛైర్మన్ లత, అంగన్వాడి టీచర్ రాజేశ్వరి, నాయకులు గోపతి నరేష్, శ్రీధర్, నాగరాజు, కంటెం ప్రవీణ్ పాల్గొన్నారు.

# అపురూప అలంకరణలో శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి

**అల్వాల్, సెప్టెంబర్ 21 ( నినాదం న్యూస్) :** ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర ఆలయంలోని ఆనంద నిలయుడికి అపురూపాలంకరణ. శనివారం సందర్భంగా పలురకాల పుష్పాల మాలలతో శ్రీవారికి తోరణాలుగా అపురూపంగా అలంకరించిన ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వేంకట రమణ చార్యులు ఆలయ ఈఓ ఏబి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఉదయం నుండే ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. అందం అనగానే ముందుగా గుర్తుకొచ్చేది పువ్వులు అలాంటి పువ్వులు స్వామివారి చెంతకు చేరి అందానికి వన్నె తెచ్చాయని, స్వామివారు పుష్పాల తోరణాల అలంకరణలో అపురూపంగా దర్శనమిచ్చారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు తులసి వెంకట రమణ చార్యులు, కొండపాక వేణు గోపాల చార్యులు, క్లర్క్ సంద్ర సుధాకర్, శ్రీవారి సేవ భక్తబృందం, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.




# ఆరు గ్యారంటీల అమలు దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం

- **మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్**



**కొల్చారం సెప్టెంబర్ 21( నినాదం న్యూస్) :** మహిళల పట్ల అపారమైన గౌరవ మర్యాదలున్న పార్టీ ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీల హామీతో అధికారులకు వచ్చిన కాంగ్రెస్ పార్టీ గారెంటీ హామీలను అమలుపరిచే దిశంగా రాష్ట్ర గౌర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కనపర్తిలో ముందుకు వెళుతున్న సందర్భంలో కొల్చారం మండలానికి 5700 గ్యాస్ సబ్సిడీ బాండ్లు విడుదల కావడం జరిగింది.
అట్టి బాండ్లను మండల వ్యాప్తంగా అన్ని గ్రామపంచాయతీ కార్యాలయంలో లబ్ధిదారులకు మహిళలకు పంచాయతి కార్యదర్శి అక్కడున్న గ్రామస్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో అందించడం జరుగుతుంది. ఈ కిష్టాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామానికి మంజూరైన 216 గ్యాస్ సబ్సిడీ బాండ్లను లబ్ధిదారులకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది శ్రీశైలం ఆధ్వర్యంలో అందించడం జరిగింది.సందర్భంగా వారు చాలా సంతోషం వ్యక్తం చేస్తూ ఎన్నో ప్రభుత్వాలు చూసావు కానీ మాట ఇచ్చి నిలబెట్టుకున్న ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్ల మహిళలందరూ కూడా సంతోష వ్యక్తం చేయడం జరుగుతుంది.
గత ప్రభుత్వాలు కల్లబల్లి మాటలతో కాలం వెళ్లదీసి వచ్చిన హామీలను కూడా అమలుపరచకుండా నేడు ఈ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను తప్పుదోవ పట్టియాలని లేనిపోని ఆరోపణ చేసిన వారికి ఈ సందర్భంగా తీవ్రంగా హెచ్చరిస్తూ కోతల ప్రభుత్వం కాదు చేతుల ప్రభుత్వమే రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వ నిరూపించిందని సదరంగం సంతోషం వ్యక్తం చేయడం జరిగింది.రాబోవు కాలంలో కూడా మిగిలిన గ్యారెంటీలను కూడా అమలు పరచే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలకు అండగా ఉంటుందని రాబోవు కాలంలో స్థానిక సమరంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేశ దిశగా కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని ఈ సందర్భంగా తెలపడం జరిగింది. ఇచ్చిన ఆర్గారంటీలో కూడా ఈ పార్టీ ఆ పార్టీ అనకుండా లబ్ధిదారులకు ఏ పార్టీ వారైనా వారికి బాండ్ల అందించడం అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కింది. ఖబర్దార్ ప్రతిపక్షక నాయకుల్లారా సహాయం చేసే చాతగాక చేసే ప్రభుత్వాన్ని చేసిన సహాయాన్ని కూడా తప్పుదోవ పట్టిస్తూ ప్రజలను అయోమయానికి గురిచేయొద్దని సందర్భంగా హెచ్చరిస్తున్నాం.. ముఖ్యమంత్రి తీసుకునే ప్రతి నిర్ణయానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించడం జరుగుతుంది అట్టి స్పందన చూసి జీర్ణించుకోలేని ఈ బీఆర్ఎస్ నాయకులు లేనిపోని ఆరోపణ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగుల గారి మల్లేష్ గౌడ్. కిష్టాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు పెద్ది శ్రీశైలం యాదవ్ కిస్టాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బసన్న గారి నర్సాపూర్ పెద్ది శ్రీనివాస్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ చాకలి ప్రభాకర్. యాదగిరి పంచాయతీ కార్యదర్శి మమత సిబ్బంది మహిళలు పాల్గొన్నారు.

## నిధులు మంజూరు చేయించాలని వినతి



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 21 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఏపిఆర్ సిగ్నటర్ విల్లాస్ (మల్లంపేట్) వాసులు డ్రైనేజీ, సీసీ రోడ్ వంటి పలు అభివృద్ధి పనుల కోసం నిధుల మంజూరు చేయించాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. మల్లంపేట వాసుల వినతికి కొలను హనుమంత రెడ్డి సానుకూలంగా స్పందించి త్వరలోనే వారి సమస్యలను పై అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇఛారు. ఈ కార్యక్రమంలో రాజశేఖర్ రెడ్డి, వంశీ కృష్ణ రెడ్డి, కిరణ్ కుమార్, సందీప్, విల్లాస్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి ఇబ్బంది తలెత్తకుండా చూడాలి

**- నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ దుర్గాప్ప గారి అశోక్ గౌడ్**



**మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 21 (నినాదం న్యూస్) :** నర్సాపూర్ పట్టణంలో గల 06వ వార్డు లో పర్యటించిన లినర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ దుర్గప్ప గారి అశోక్ గౌడ్ లి వారితోపాటు వైస్ చైర్మన్ నయీముద్దీన్ వార్డులో నిన్న నల్లాల ద్వారా నీళ్లు రావడంలేదని కొంతమంది ఫిర్యాదు చేయడంతో వెంటనే వార్డులో పర్యటించి అక్కడున్న సమస్యలను వాటర్ మేళ్లతో తో చర్చించి కొంతమంది ఇండ్లలో నల్లాలకు మోటర్లు బిగించి వాడడం వలన మిగతా వారికి నీళ్లు రావడంలేదని గుర్తించి వారి వారి ఇండ్లలో చూడ్డం జరిగింది నిన్న మీడియాలో మాట్లాడిన ఫారూఖ్ అనే వ్యక్తి ఆరు నెలల నుండి నీళ్లు రావడం లేదు అని మాట్లాడడం జరిగింది శనివారంం నాడు వారి ఇంటిలో గల నల్లాలు చెక్ చేయడంతో వారి ఇంటిలో మోటార్ ద్వారా వస్తున్నా నీళ్లను మనం చూస్తున్నాం వార్డులో చాలామంది ఇలాగే మోటార్లు బియ్యడంతో మిగతా ప్రజలకు ఇబ్బం దులు అవుతున్నాయని వార్డు ప్రజలు తెలిపారు అలాగే కొన్నిళ్లకు పైప్ లైన్ లేనందున వెంటనే లైన్ వేయాల్సిందిగా సిబ్బందిని ఆదేశించిన లిమున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ శానిటేషన్ ఇన్స్పెక్టర్ సల్ల మురళి వాటర్ సప్లై ఇన్స్పెక్టర్ వినీత్ రాజ్ వార్డ్ అధికారు లు రణదీప్ రాములు పరశురాం రెడ్డి సురేష్ జవాన్ ఎల్లం వాటర్ వాటర్ మెయిన్స్ ఎలక్ట్రిషన్లు మున్సిపల్ సిబ్బంది వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ షెడ్డు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు డొల్లాలి

- **11 సంవత్సరాలుగా ఎండకు ఎండి వానకు తడిసి తుప్పు పట్టిన సామాగ్రిని ఎలా వినియోగిస్తారు**
- **ఏమీ పట్టనట్టు చోద్యం చూస్తున్న మున్సిపల్ పాలకవర్గం**




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 21 నినాదం న్యూస్:** వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయం వెనుక భాగంలో 2014లో డిపార్ట్మెంట్ ద్వారా దాదాపు 8 లక్షల వ్యాయంతో కట్టించబడిన డంపింగ్ యార్డ్ షెడ్డును ఇన్నాళ్లు నిరుపయోగంగా ఉంచి, ప్రస్తుతం 2024 దాదాపు 11 సంవత్సరాల తర్వాత ఎండకు ఎండి వానకు తడిసి తుప్పు పట్టి నాణ్యత లోపించిన ఆ యొక్క సామాగ్రిని తిరిగి వినియోగిస్తూ డంపింగ్ యార్డ్ షెడ్డు నిర్మాణంలో వాడుతున్నారు, నాణ్యత ప్రమాణాలు లేని ఆ యొక్క నిర్మాణంతో ప్రమాదం జరిగితే ఆ యొక్క సగ్రిగ్రేషన్ షెడ్ కింద పనిచేసే శానిటేషన్ కార్మికుల భద్రత బాధ్యతలు ఎవరు తీసుకుంటారని డిప్యూటీ ఇంజనీర్ మీడియా మిత్రులు వివరణ కోరగా తనకు ఎలాంటి సంబంధం లేదని మున్సిపల్ కమిషనర్ మరియు చైర్మన్ తెలుసనే సమాధానం ఎంతవరకు సబాబు, ఆ యొక్క షెడ్ పై విజిలెన్స్ నాసిరకం కేసు క్లియర్ అయ్యిందా? ప్రస్తుతం నిర్మిస్తున్న షెడ్డు టెండర్ ద్వారా నిర్మిస్తున్నారా లేక నామినేట్ చేశారా? కలెక్టర్ ఎమర్జెన్సీ నిధులతో ఇలాంటి నిర్మాణం జరిగితే రాబోవు రోజుల్లో ఎలాంటి ప్రమాదాలకు దారితీస్తుందో ఈ అంశంపై ఉన్నతాధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూద్దాం.

## ఆశ్రమ ప్రాథమిక పాఠశాలలకు గ్రాంట్ తక్షణమే విడుదల చేయాలి

**- టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగా రాంబాబు**



**ఆళ్లపల్లి సెప్టెంబర్ 21 నినాదం న్యూస్ :** ఆశ్రమ ప్రాథమిక పాఠశాలలకు గ్రాంట్ నిధులు మంజూరు చేయాలని టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగా రాంబాబు ఓ ప్రకటనలో వారు అన్నారు. వారు విలేకరులతో మాట్లాడుతూ.. సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ ఐటీడీఏ పరిధిలో గల ఆశ్రమ ప్రాథమిక పాఠశాలలకు గ్రాంట్ మంజూరు చేయడం లేదని అదేవిధంగా పాఠశాలలో చదువుతున్న డే స్కాలర్ పిల్లలకు ఉచిత దుస్తులు, నోటు పుస్తకాలు కనీస సౌకర్యాలు అందడం లేదని ఆయా పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు స్టేషనరీ వస్తువులు తీసుకొనుటకు మానసిక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి ఆయా పాఠశాలలకు రావాల్సిన గ్రాంటును ఈ విద్య సంవత్సరం నుండి వెంటనే అమలు చేయాలని ఐటీడీఏ ఉన్నతాధికారులను ఈ కార్యక్రమంలో రామయ్య, రామకృష్ణ, రమేష్, రవి, తదితరులు పాల్గొన్నారు.

# మండల ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



**కొడంగల్ నినాదం సెప్టెంబర్ 5 :** సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వారోత్సవాల సందర్భంగా మండలంలోని ఉత్తమ ఉపాధ్యాయులను మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో ఘనంగా సన్మానించారు. ఉత్తమ ఉపాధ్యాయులుగ ఎం ప్రశాంత్ కుమార్ జడ్పిహెచ్ఎస్ బొమ్మరాస్పేట్ శరణప్ప ఆశ్రమ పాఠశాల బొట్లవోని తండా డి శివకుమార్ జడ్.పి.హెచ్.ఎస్ చౌదర్పల్లి కే సత్యవతి నాగిరెడ్డిపల్లి సీమా పర్వీన్,రేగడి మైలవరం ఎస్ సునీత బురాన్పూర్ కే మహేశ్వరి మదనపల్లి తండా జి కావేరి మదనపల్లి సి ఆర్ పి సోమ్లా..తదితరులకు ఎంఎన్ఓ ఎంఈఓ ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో శాలువా, పూలదండలతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి.రామ్ రెడ్డి నోడల్ ఆఫీసర్ హరిలాల్ చౌదర్పల్లి జిహెచ్ఎం రవీందర్ గౌడ్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు గౌరారం గోపాల్ ,నరేందర్ గౌడ్ బాకారం చంద్రశేఖర్,మల్లయ్య అనిల్ కుమార్.శశిధర్ జిల్లా కార్యదర్శి మల్లేష్ రూప ప్రధాన కార్యదర్శి ఎజస్ ఐమాద్ అమ్మానాన్న ఫౌండేషన్ ప్రవీణ్ కుమార్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఉతదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు కార్మికుల జీవితాలతో ఆడుకుంటున్న తెలంగాణ ప్రభుత్వం

- కార్మికులను నిలువు దోపిడీ చేస్తున్న పెత్తందారీ వ్యవస్థ
- ఆ మురాకు మేస్త్రి కార్మిక శాఖ మంత్రి
- పదిహేను సంవత్సరాలుగా తెలంగాణలో సవరణకు నోచుకోని కాంట్రాక్టు కార్మికుల కనీస వేతన జీఓ
- లైవ్ స్టేట్ కోఆర్డినేటర్ జాదవ్ రమేష్ నాయక్



**డోర్నకల్ సెప్టెంబర్ 21 (నినాదం న్యూస్ ) :** మన నిధులు మన నియామకాలు మన నీళ్ళు అని ఉవ్వెత్తున ఎగిసిన తెలంగాణ ఉద్యమం లో మాన ప్రాణాలు అడ్డు పెట్టీ తెలంగాణ కోసం ఉద్యమం లో పాల్గొన్నది తెలంగాణ కాంట్రాక్టు కార్మికులు వారిని విస్మరించిన వెలమల ప్రభుత్వం,వారి మనో భావాలను దెబ్బ తీస్తున్న రెడ్డి ప్రభుత్వం అని లంబాడీల ఐక్య వేదిక రాష్ట్ర ముఖ్య సమన్వయ కర్త జాదవ్ రమేష్ నాయక్ ధ్వజం ఎత్తారు.ఇవ్వాలా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని విభాగాలలో ఔట్ సోర్సింగ్ రక్కసి వచ్చి నిరుద్యోగ యువత యొక్క ఆర్థిక పరిస్థితులను ఆసరా చేసుకొని వారి యొక్క నిపుణత ను వారి శ్రమను ఇటు ప్రభుత్వ కనుసన్నలలో నడుస్తున్న విభాగాలు, అటు ప్రయివేటు రంగం లో నడుస్తున్న పరిశ్రమలు తెలంగాణ లో దోచుకుంటున్నాయి కానీ ఈ తెలంగాణ రాష్ట్ర ము లో గత పదిహేను సంవ్సరాలుగా కనీస వేతన జి.ఓ ను ఇప్పటి వరకు తేవక పోవడం వీరి దోపిడీ కి నాంది అని తెలియచేసారు.ఇవ్వాలా కాంట్రాక్టు కార్మికులు గా ఎస్సీ లు ఎస్టి లు,బీసీ లు అత్యధికముగా ఈ విధముగా శ్రమ దోపిడి కి తెలంగాణ లో గురి అయి చాలి చాలని జీతాలతో కుటుంబాలను నడపలేక పిల్లలకు నాణ్యమయిన చదువులు చదివించలేక ఆత్మ హత్యలు చేసుకుంటున్నారు. దీని ప్రభుత్వ పెద్దలు గమనించి త్వరిత గతిన పెండింగ్ లో ఉన్న జి. ఓ నువిడుదల చేయాలి అని లంబాడీల ఐక్య వేదిక డిమాండ్ చేస్తుంది అని తెలియ చేసారు.చేయని యెడల ప్రజా సంఘాలతో, కార్మిక సంఘాలతో ఐక్య కార్య చరణను రూపొందిస్తాం అని తెలియ చేసారు.ఇప్పటికీ అయిన ఈ రాష్ట్రం కార్మిక శాఖ మంత్రి ని నియమించాలి అని అన్ని శాఖ లను ముఖ్య మంత్రి దగ్గర పెట్టుకోకుండా దాని లో అత్యధిక జనాభా కలిగిన తెగ గా ఈ రాష్ట్రము లో ఉన్న లంబాడీల యొక్క ప్రాతినిధ్యం ఉండే లాగా మంత్రి పదవి ఇవ్వాలని అలాగే లంబాడీల వ్యతిరేకి సీతక్కను వర్గీకరణ కమిటీ లో పెట్టీ లంబాడీ బిడ్డకు అవకాశం ఇవ్వకుండా చేయడం రేవంత్ రెడ్డి కపట ప్రేమకు నిదర్శనం అని ఘాటుగా స్పందించారు.ఎస్సీ ,ఎస్టీ,బీసీ ల వర్గీకరణ తో లాభం ఉండదు అని తెలియ చేసారు. దీని ద్వారా కపట ప్రేమ చూపించే కొన్ని కులాలకు మాత్రమే లాభం ఉంటుంది అని తెలియ చేసారు.ఈ దేశం లో కులాల పరముగా,తెగలగా పరముగా , జన గణన జరగాలి కానీ ఇవి చేయకుండా జంతువుల జనాభా లెక్కించడం లో ఈ మనువాద ప్రభుత్వాలు అత్యుత్సాహం చూపిస్తున్నాయి అని తెలంగాణ లో బీహార్ లాగ అన్ని కులాల జన గణన జరపాలి అని డిమాండ్ చేసారు.తెగల యొక్క,కులాల యొక్క ఆర్థిక స్థితి గతులు,స్థిర చర ఆస్తుల స్థితి గతులు,విద్యా ఆరోగ్య పరము అయిన స్థితి గతులు ఇలా జీవ ప్రమాణిక రేటు నీ నిశ్చయించే ప్రపంచ స్థాయి సాంకేతిక ప్రమానాలను అధ్యయనం చేసిన తరువాత మాత్రమే వర్గీకరణ మీద దృష్టి పెట్టాలి అని అది కూడా జనాభా దామాషా ప్రకారం ఎవరి జనాభా ఎంతో వారికి అంత వాట ఇవ్వాలి అని ఏ టూ జెడ్ వర్గీకరణ జరగాలి అని డిమాండ్ చేసారు.

## ఎస్సారెస్పీ భూమిని ఆక్రమించిన వారిపై కేసు నమోదు

- జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి

**జమ్మికుంట, సెప్టెంబర్ 21 ( నినాదం న్యూస్):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని రామన్నపల్లి గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు ఎస్సారెస్పీ భూమిని కబ్జా చేశారని ఎస్సారెస్పీ డి ఈ ఈ రాము ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు జమ్మికుంట పట్టణ సీఐ వరగంటి రవి తెలిపారు.. సిఐ రవి తెలిపిన వివరాల ప్రకారం రామన్నపల్లి గ్రామానికి చెందిన పూరెల్ల రాకేశ్ తండ్రి మొగిలి,మేడిపల్లి రవీందర్ తండ్రి రాజకోమురయ్య ఎస్సారెస్పీ ఆధీనంలో గల ఐ ఆర్ 8యల్ డి బి ఎం 16 ఉప కలువ ఇన్స్పెక్షన్ పాత్ యొక్క కట్టను శుక్రవారం రాత్రి ధ్వంసము చేసి,చదునుచేసి అక్రమంగా ప్రవేశించి ఎలాంటి పర్మిషన్ లేకుండా 108 మీటర్లు పొడవు, 4 మీటర్లు ల వెడల్పు సి సి రోడ్ వేయడం జరిగిందని అన్నారు.. పై ఇద్దరికీ సి సి రోడ్ వేయవద్దని అధికారులు చెప్పిన వినకుండా రోడ్ వేసిన వారిపై శనివారం పిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేయనైనది..

# పల్లె పోరుకు రంగం సిద్ధం

- తేలిన ఓటర్ల జాబితా
- ఉమ్మడి జిల్లాలో 1740 గ్రామ పంచాయతీలు
- మొదలైన ఎన్నికల సందడి
- ఈనెల 28న వార్డుల వారీగా జాబితా



**కోదాడ, సెప్టెంబర్ 21 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించడానికి కసరత్తులు ముమ్మరం చేసింది. దీంతో భాగంగా పల్లె పోరుకు రంగం సిద్ధమైంది. ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి.వీలైనంత త్వరగా స్థానిక ఎన్నికలు పూర్తి చేయాలనే లక్ష్యంగా ప్రభుత్వం అడుగులు వేస్తుంది. ఒక వైపు కులగణన తరువాతే స్థానిక పోరు ఉంటుందని ప్రకటించిన ప్రభుత్వం తాజాగా స్థానిక పోరుకు సంబంధించిన ఓటర్ జాబితాను విడుదల చేసింది. ఈనెల 13 ఓటర్ ముసాయిదానువిడుదల చేశారు. 14 నుంచి 21 వరకు అభ్యంతరాలను స్వీకరిస్తారు.18న జిల్లా స్థాయిలో 19న మండల స్థాయిలో సమావేశం నిర్వహిస్తారు.ఈనెల 28న వార్డుల వారీగా ఓటర్ తుది జాబితాను ప్రకటించనున్నారు.దీంతో గ్రామాల్లో ఎన్నికల వేడి రాజుకుంది. గ్రామాల్లో సర్పంచ్ వార్డుమెంబర్లు, ఎంపీటీసీ, జ్పడీటీసీలకు పోటీచేయడానికికి ఆశావాహులు సిద్ధమవుతున్నారు. నల్లగొండ ఉమ్మడి జిల్లాలోని 1740 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అవసరమైన కసరత్తుసంబంధిత శాఖ అధికారులు ప్రారంభించారు. గ్రామపంచాయతీ సర్పంచుల పదవికాలం ఈ ఏడాది ఫిబ్రవరిలో ముగిసింది. గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతుంది. ఈ మేరకు పంచాయతీఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అధికారులు ఓటర్ జాబితా తయారీలో నిమగ్నం అయ్యారు. తాజాగా ఓటర్ జాబితా ముసాయిదాను విడుదల చేయడంతో పల్లె పోరుకు రంగం సిద్ధమైంది. ఒక్కో వార్డులో 650మంది ఓటర్లు ఉండేవిధంగా జాబితాను తయారు చేస్తున్నారు. అంతకంటే ఎక్కువ ఓటర్లుఉంటే అదనంగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాల్సి ఉంటుంది.మూడు విడదల్లో పోలింగ్కు కసరత్తు...ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మూడు విడతలలో పంచాయతీ ఎన్నికలు పోలింగ్ నిర్వహించడానికి అధికార యంత్రాంగం కసరత్తు చేస్తుంది. 2019 లో మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించారు. పంచాయతీ ఎన్ని కల తరువాత మండల జిల్లా పరిషత్ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. పల్లెల్లో సందడి....త్వరలోనే గ్రామపంచాయతీ ఎన్నికలు జరిగే అవకాశం ఉండటంతో పల్లెలో ఎన్నికల సందడి ఏర్పడింది. సర్పంచ్లు పోటీచేసే ఆశావాహులు ప్రజల మద్దతు కూడగట్టుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. పలు గ్రామాలలో వినాయక మండపాల విగ్రహదాతలుగా, అన్నదానాలు చేస్తూ వినాయక ఉత్సవాలతోనే ఆశావాహులు యువత ఓటర్లను ఆకర్షించేందుకు గ్రామాల్లో విగ్రహాలను కొనివ్వడంతో పాటు అన్ని కార్యక్రమాల్లో హల్చల్ చేస్తూ ప్రజలను ఆకర్షించే ప్రయత్నాలు చేసారు. ఎన్నికలు ఎప్పుడు నిర్ణయించిన తాము పోటీలో ఉంటామని సంకేతాలు ఇస్తున్నారు. కొన్ని చోట్ల ప్రజలలో పేర్లు ఉన్న తాజా మాజీలు మళ్లీ ప్రజల మధ్య ఉంటున్నారు మరికొన్ని చోట్ల అధికార పార్టీకి చెందిన నాయకులు ప్రభుత్వం తమదేనని తాము ఉంటేనే పనులు జరుగుతాయని ప్రజలకు దగ్గరయ్యే ప్రయత్నాలు చేస్తున్నారు. ఒక్కొక గ్రామంలో నలుగురు ఐదుగురు ఆశావాహులు తమవంతు ప్రయత్నాలు చేస్తున్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రెండు పర్యాయాలు జరిగిన ఎన్నికల్లో ఆ పార్టీకి చెందిన సర్పంచే 90శాతం నెగ్గారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటంతో ఈ సారి తమను ఆదరిస్తారని కా ంగ్రెస్ శ్రేణులు ప్రజలకు దగ్గరయ్యే ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో గ్రామాల్లో పోటీదారుల సందడి నెలకొంది. పల్లెలో జరిగే ప్రభుత్వ కార్యక్రమాలు, పండుగల సందర్భంగా అధికార పార్టీ నాయకులతో పాటు పోటీదారుల సందడి కనిపిస్తుంది. ఇటీవల జరిగిన రెండు విడతల రుణమాఫీ కార్యక్రమంతో ఆయా గ్రామాలలో రుణమాఫీ అయిన రైతులను కలిసి అధికార పార్టీ నాయకులు సంబరాలు చేసుకుంటున్నారు. పంచాయతీలకు రెండు పర్యాయాలు ఒకే రిజర్వేషన్ అంటే గత ఎన్నికల ముందు అప్పటి ప్రభుత్వం చట్టం చేసింది. ప్రస్తుతం అవే రిజర్వేషన్లు ఉంటాయని ఆయా సామాజిక వర్గాలకు చెందిన ఆశావాహులు ప్రయత్నాలు మొదలు పెట్టారు. ప్రభుత్వం మారడంతో ఒకవేళ చట్టంలో మార్పులు చేసి కొత్త రిజర్వేషన్లు అమలు చేస్తే ప్రస్తుత ఆశావాహుల ఆశలపై నీల్లు చల్లినట్లు అవుతుంది. అప్పుడు కొత్త నాయకులు తెరపైకి ం0వచ్చే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం రిజర్వేషన్పై ఆశావాహులు తర్జన భర్జనలు పడుతున్నారు.


# అయ్యా కలెక్టర్ గారూ.. మా గోడు పట్టించుకోండి సారూ

- మాభూమి మాకు పట్టా చేయించండి
- సర్వేనంబర్ 365 లో 1.23,364/ఆ1 లో 0.13 భూమి గల్లంతు
- అధికారులను మాముల్లతో మభ్యపెట్టి పట్టా చేసుకున్నాడు : బాధితుడి ఆరోపణ
- రెవెన్యూ అధికారులు స్పందించకపోవడంలో ఆంతర్యం ఏమిటి
- నా భూమిని వేరే వ్యక్తికి పట్టాచేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలి
- న్యాయం చేయకపోతే చావే దిక్కు



**తుంగతుర్తి,సెప్టెంబర్ 21(నినాదం న్యూస్):** అయ్య కలెక్టర్ గారు మా గోడును పట్టించుకోండి అని నాగారం మండల పరిధిలోని లక్ష్మాపురం ఆవాస గ్రామం కాశీ తండ రైతు షేక్ కాశిం తన గోడును పత్రిక విలేకరుల సమావేశంలో తెలిపారు.శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని పసునూర్ శివారులోని సర్వే నంబర్ 365లో 1.23 గుంటల భూమి 364/ఆ1లో 0.13 గుంటల భూమి నాకు ఉన్నది.నా భూమిని నా తమ్ముడు షేక్ భురాన్ అక్రమంగా నా ప్రమేయం లేకుండా మండల రెవిన్యూ అధికారులను మాముల్లతో మభ్య పెట్టి పట్టా చేసుకున్నాడని ఆరోపించారు.మొదట రెవెన్యూ అధికారులను సంప్రదించి పిర్యాదు చేయగా ఇరువురి సమక్షంలోఎంక్వయిరీ చేస్తామని చెప్పారు.బురాన్ ఒక్కడే కార్యాలయానికి వచ్చి రెవెన్యూ ఇన్స్పెక్టర్ ను తన బైక్ పై తీసుకొని ఎంక్వయిరీ చేయించారని ఆరోపించారు.ఇట్టి విషయంపై శనివారం తహసీల్దార్ ను సంప్రదించగా భూరన్ కు గతంలో ఉన్న తహసిల్దార్ లు పట్టా చేశారని తెలిపారు.గతంలో ఉన్న తాసిల్దారు లు బురాన్ పేరు మీద రెండు ధరణి పాస్ పుస్తకాలు మంజూరు చేసి వాటిని రద్దుచేసి తిరిగి మూడోది మంజూరు చేస్తూ నాకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.నా భూమి విషయంలో రెవెన్యూ అధికారుల స్పందించకపోవడం లో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.భూ సమస్యను పరిష్కరించమని తాసిల్దార్ కార్యాలయానికి వెళ్ళగా నీవు అమ్ముకున్నావు అని అధికారులు ప్రశ్నించడం విడ్డూరంగా ఉంది అని అన్నారు.నా భూమిని వేరే వ్యక్తికి పట్టా చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.జిల్లా కలెక్టర్ అధికారులు స్పందించి న్యాయం చేయకపోతే నాకు చావే దిక్కని అన్నారు.


ధరణి | Dharani
Integrated Land Records Management System
Government of Telangana
Land Details Search
District: Suryapet | సూర్యాపేట
Mandal: Nagaram | నాగారం
Village: Pasnur
Khata Number: 905
Survey No./ Sub-Division No.: 364/ఆ1
Caste Category: BC-E
Gender: Male
Total Extent (Ac. Gts): 0.1400
Nature of Land: Patta
Classification of Land: Wetlands
Market value of Survey no.(in INR): 337500
Land Status: Not Signed
Land Type: Agriculture Lands
Transaction Status: Ongoing transaction on Survey no / Sub-division no with application number 2400074490 is under process in Passbook Data Correction Process.
eKYC Status: Aadhaar available & e-KYC completed


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పట్టాదారు పాసు పుస్తకం
905